సమస్యలు పరిష్కరించాలని మేరు కులస్తుల వినతి


ఈటలకు వినతిపత్రం అందజేస్తూ..

రామంతాపూర్: మేరు కులవృత్తి దారుల సమస్యలను పరిష్కరించడానికి చొరవ చూపాలని బుధవారం మేరు దర్జీ కులాల సంక్షేమ సంఘం రాష్ట్ర నేతలు మల్కాజిగిరి బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌కు వినతిపత్రం సమర్పించారు. కేంద్ర ప్రభుత్వ ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్ తదితర సంస్థలోని ఉద్యోగుల ఏకరూప దుస్తులు కుట్టే పనిని దర్జీలకే అప్పగించే విధంగా కృషి చేయాలని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. దర్జీల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన హామీనిచ్చారు. కార్యక్రమంలో మేరు సంఘం రాష్ట్ర ప్రతినిధులు సింగు విష్ణు, కర్నె శ్రీనివాస్, సాయినాథ్, శాంతి, జనార్దన్, దీపక్ తదితరులు ఉన్నారు.

హజ్ యాత్రికులకు అభినందనలు


హజ్ యాత్రికులను కలిసిన మైనార్టీ నాయకులు

గౌతంనగర్: నగరంలోని హజ్ హౌస్ నుంచి బుధవారం హజ్ యాత్రకు మొదటి విమానంలో పలువురు ముస్లింలు బుధవారం బయలురారు. ఈ సందర్భంగా టీపీసీసీఎం రాష్ట్ర కో–ఆర్డినేటర్, తెలంగాణ రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు ఎండీ ముజీబుద్దీన్‌తో పాటు ఎండీ ఉస్మాన్‌ఖాన్, కాంగ్రెస్ నాయకులు సయ్యద్ అస్గర్‌మౌలాలికి చెందిన ముజీబ్ జమాలు కలిశారు.

దేశంలో మళ్లీ బీజేపీకే అధికారం

మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్


రామంతాపూర్‌లో బీసీల ఆత్మీయ సమ్మేళనంలో ఈటల రాజేందర్


చర్లపల్లిలో బీజేపీలోకి ఆహ్వానిస్తున్న పార్టీ నాయకులు

రామంతాపూర్: ఆరు గ్యారంటీలు అమలు చేస్తామంటూ అబద్ధపు హామీలిచ్చి అధికారంలోకి వచ్చి, ఇప్పుడు నిధులు లేవంటూ సాకులు చెబుతూ సంక్షేమ పథకాల అమలులో ఆలస్యం అవుతోందని సీఎం రేవంత్‌రెడ్డి అంటున్నారని మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. రామంతాపూర్‌లోని వంశరాజ్ సంక్షేమ సంఘం భవనంలో బుధవారం జరిగిన బీసీ కులాల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాజీ మంత్రి కృష్ణ యాదవ్, మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, కార్పొరేటర్ బండారు శ్రీవాణితో కలిసి పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఇతరుల మీద బురద చల్లుతూ పూటకోమాట మాట్లాడుతున్నారన్నారు. బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే ప్రయోజనం లేదన్నారు. దేశంలో మళ్లీ అధికారంలోకి వచ్చేది బీజేపీ అన్నారు. మాజీ మంత్రి కృష్ణయాదవ్, మాజీ ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి, కార్పొరేటర్ శ్రీవాణి పాల్గొన్నారు.

మోదీ పాలనకు ఆకర్షితులై చేరికలు

కుషాయిగూడ: ప్రధాని మోదీ పాలన తీరుకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని బీజేపీ నేతలన్నారు. చర్లపల్లి డివిజన్ వెంకట్‌రెడ్డినగర్ కాలనీ ప్రధాన కార్యదర్శి వెంకట్‌రెడ్డి బుధవారం బీజేపీలో చేరారు. స్థానిక బీజేపీ నాయకులు కండువా కప్పి ఆహ్వానించారు. బీజేపీ నాయకులు కొమ్ము నర్సింగరావు, మురళిగౌడ్, గణేష్ ముదిరాజ్, విద్యాసాగర్, అప్పినాయి, బాలకృష్ణ, ప్రసాద్‌నాయుడు, రాజు, సుధాకర్ పాల్గొన్నారు.

బీజేపీ విజయం ఖాయం

రామంతాపూర్: డివిజన్ పరిధిలోని కామాక్షిపురం వివేక్‌నగర్ తదితర ప్రాంతాల్లో బుధవారం కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్‌రావు బీజేపీ కార్యకర్తలు నేతలతో కలిసి విస్తృతంగా పర్యటించి బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. పలువురు బీజేపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గౌతంనగర్‌లో జోరుగా ప్రచారం

గౌతంనగర్: మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌ను గెలిపించాలని కోరుతూ బీజేపీ నాయకులు బుధవారం వాణినగర్‌లో ప్రచారం చేశారు. కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి ఈటల రాజేందర్‌ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. నాయకులు శ్రీనివాస్‌ముదిరాజ్, లక్ష్మణ్, గణేష్, తేజ, చందు, ధన్‌రాజ్, మంజుల తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారంలో నాయకులు

మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌ని గెలిపించాలని కోరుతూ బుధవారం మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రావణ్, పలువురు బీజేపీ నాయకులు గౌతంనగర్, పలు కాలనీల్లో ఇంటింటి ప్రచారం చేశారు. ఈటల బిందు, ఊరపల్లి రాంబాబు, శ్రీకాంత్ గుప్తా, ప్రభుగుప్తా, లక్ష్మణ్‌రావు పాల్గొన్నారు.

తమిళుల సంక్షేమానికి బీజేపీ కృషి

అల్వాల్: తమిళుల సంక్షేమానికి బీజేపీ ప్రభుత్వం కృషి చేస్తుందని బీజేపీ మహిళా మోర్చా జాతీయ అధ్యక్షురాలు వనతిశ్రీనివాసన్, మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. నేరేడ్‌మెట్‌లో మహాభోది ఫంక్షన్‌హాలులో బీజేపీ తమిళ్ సమ్మేళన్ బుధవారం జరిగింది. బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డి, స్థానిక నాయకులు ప్రసన్న, ధనలక్ష్మీ, అరుల్‌రాజ్, సత్యనారాయణబాబు, పర్వతాలు పాల్గొన్నారు.


నేరేడ్‌మెట్‌లో మాట్లాడుతున్న ఈటల

గెలిచేది ఈటలే..

మల్లాపూర్: బీఆర్ఎస్, కాంగ్రెస్‌లను ప్రజలు నమ్మరని బీజేపీ మల్లాపూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి ముత్యంరెడ్డి అన్నారు. బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ మద్దతుగా మల్లాపూర్‌లో బీజేపీ నేతలు ఇంటింటికీ తిరిగి ఓటు అభ్యర్థించారు.


మల్లాపూర్‌లో ప్రచారం చేస్తున్న బీజేపీ నేతలు


రామంతాపూర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ శ్రీవాణి


వాణినగర్‌లో ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు


గౌతంనగర్‌లో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ శ్రావణ్

మల్కాజిగిరి ప్రగతికి నిరంతరం కృషి చేస్తా


వైష్ణవీ ప్రసాద్‌కు స్వాగతం పలుకుతున్న మహిళలు

నాగోలు: మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని సమస్యలను పార్లమెంట్‌లో లేవనెత్తి వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని మల్కాజిగిరి స్వతంత్ర ఎంపీ అభ్యర్థి పెండ్యాల శేష సాయి వర ప్రసాద్ (వైష్ణవీ ప్రసాద్) అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఆయన నియోజకవర్గ పరిధిలోని ఎల్‌బీ నగర్, ఉప్పల్, మల్కాజిగిరి, బాలానగర్, రాజు కాలనీ, కీసర, మేడ్చల్, కంటోన్మెంట్‌ల్లోని వివిధ కాలనీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైష్ణవీ ప్రసాద్ మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో తాను మల్కాజిగి ఎంపీగా పోటీ చేస్తున్నానని తెలిపారు. ఎంపీగా తనను గెలిపిస్తే నియోజకవర్గంలోని ప్రతి ఇంటి సంక్షేమం, పేదలు, ప్రగతి కోసం కృషి చేస్తానని అన్నారు. మహిళల అభివృద్ధి, భద్రత, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ కోసం నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బ్రహ్మశ్రీ సుభాష్ పత్రిజీ ఆశీస్సులతో పిరమిడ్ పార్టీ బలపర్చిన తనను ఫ్లూట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. దుడ్డు సుబ్రహ్మణ్యం, లక్ష్మీనారాయణ, మంగపతిరావు, దర్శనం శర్మ, ఆలూరి, గొల్లపూడి రాజేశ్వరరావు, మంగు రాఘవరావు పాల్గొన్నారు.

పదిలో మెరిసిన ముద్ర స్కూల్ విద్యార్థులు


విద్యార్థులను అభినందిస్తున్న రమేష్

మేడిపల్లి: పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ముద్ర హైస్కూల్ ఉత్తమ ఫలితాలను సాధించినట్లు ఆ పాఠశాల కరస్పాండెంట్ జీవీ రమేష్ వెల్లడించారు. పీర్జాదిగూడలో బుధవారం ఆయన మాట్లాడుతూ హారిక 10/10 జీపీఏ, కనిష్క 10/9.8, సాయివర్షిత 10/9.7, మహిమ, స్నిగ్ధ, అనురాగ్, రోహిత్, 10/9.5 జీపీఏ సాధించినట్లు వెల్లడించారు. విద్యార్థులను ఆయన అభినందించారు.

అన్నదానం మహాదానం



ఉప్పల్: అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ సికింద్రాబాద్ జోన్, ఆర్యవైశ్య సంఘం సంయుక్తాధ్వర్యంలో అమావాస్య సందర్భంగా హబ్సిగూడలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఉప్పల శ్రీనివాసగుప్తా హాజరై అన్నదానం మహాదానం అన్నారు. బెలిదే నర్సింహారావు, రివకుమార్, ప్రభాకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలి


వెంకటాపురంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


బోడుప్పల్ వాసవినగర్‌లో ఇంటింటి ప్రచారంలో నేతలు


ఇందిరానగర్‌లో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ ప్రభుదాస్


ఎస్వీనగర్‌లో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నేతలు

మల్లాపూర్: పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలించాలని కోరుతూ మల్లాపూర్‌లో బీఆర్ఎస్ నేతలు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. మల్లాపూర్ ఎస్వీనగర్‌లో రాగిడికి మద్దతుగా బుధవారం ఇంటింటి ప్రచారం చేపట్టారు. అనంతరం బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతూ బీఆర్ఎస్ అభ్యర్థితోనే మల్కాజ్‌గిరి అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రశ్నించే వ్యక్తి రాగిడి లక్ష్మారెడ్డిని పార్లమెంట్‌కు పంపించాలన్నారు. ప్రచారంలో బీఆర్ఎస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి తండా వాసుదేవగౌడ్, కర్నె మల్లేష్, కీర్తి శ్రీకాంత్, కర్ని సోమేష్, సత్తయ్య ఉన్నారు.

ప్రభుత్వ వ్యతిరేకతే బీఆర్ఎస్‌ను గెలిపిస్తుంది

కుషాయిగూడ: 4 నెలల కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతే బీఆర్ఎస్‌ను గెలిపిస్తుందని కార్పొరేటర్ ప్రభుదాస్ అన్నారు. బీఆర్ఎస్ మల్కాజిగిరి లోక్‌సభ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా మీర్‌పేట–హెచ్‌బీకాలనీ డివిజన్, ఇందిరానగర్ ఫేజ్–2లో బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డితో పాటు బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారంలో నేతలు

బోడుప్పల్: మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరుతూ బుధవారం 23వ డివిజన్ పరిధిలో సప్తగిరిహిల్స్, వాసవినగర్ కాలనీల్లో బీఆర్ఎస్ నేతలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మిట్టపల్లి సురేందర్‌రెడ్డి, శత్రుఘ్న, ప్రవీణ్‌రెడ్డి, అలీ, రాజ్‌కుమార్, ఉపేందర్, రవీంద్రచారి, మహేష్ పాల్గొన్నారు.

వెంకటాపురంలో బీఆర్ఎస్ ప్రచారం

అల్వాల్: మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు బుధవారం వెంకటాపురం డివిజన్‌లోని గొల్లగూడ, గాయత్రినగర్, బృందావన్ కాలనీలో ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. అనిల్‌కిషోర్‌గౌడ్, ప్రభాకర్, దేవయ్యగౌడ్, సురేష్, వీరేశం, ముత్యాలు, సంధ్య, ఉషారాణి పాల్గొన్నారు.



కాంగ్రెస్‌తోనే సంక్షేమం సాధ్యం

మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు


మల్కాజిగిరిలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు


18వ డివిజన్‌లో బోడుప్పల్ అధ్యక్షుడు పోగుల నర్సింహారెడ్డి ప్రచారం


పారిశ్రామికవేత్తల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి

మల్కాజిగిరి: రాష్ట్రంలో కాంగ్రెస్‌తోనే సంక్షేమం సాధ్యమవుతుందని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. మల్కాజిగిరి డివిజన్ భగత్‌సింగ్‌నగర్‌లో బీఆర్ఎస్‌కు చెందిన పలువురు బుధవారం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో ప్రజా సంక్షేమం గాలికి వదిలిపెట్టారన్నారు. అధికారంలోకి వచ్చిన 3 నెలల్లోనే ఇచ్చిన మాటకు కట్టుబడి పథకాలను అమలు చేయడం కాంగ్రెస్ పార్టీకే చెల్లిందన్నారు. కార్యక్రమంలో పార్టీలో చేరిన శ్యామల సాయినాథ్, బ్రహ్మప్రసాద్, శ్రీనివాస్, బాలమహేందర్ తదితరులతో పాటు నాయకులు సతీష్‌కుమార్, సానాది శంకర్, సంపత్ ఉన్నారు.

కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

బోడుప్పల్: కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్‌రెడ్డి గెలుపు కోసం కార్యకర్తలు, నాయకులు సైనికుల వలే పని చేయాలని కాంగ్రెస్ పార్టీ బోడుప్పల్ అధ్యక్షుడు పోగుల నర్సింహారెడ్డి అన్నారు. బోడుప్పల్ 18వ డివిజన్ పరిధిలోని శ్రీలక్ష్మినగర్, విజయపురి కాలనీల్లో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో ఆయన పాల్గొని కరపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో 18వ డివిజన్ కార్పొరేటర్ పులకండ్ల హేమలతారెడ్డి, నాయకులు పులకండ్ల జంగారెడ్డి, పోగుల వీరారెడ్డి కాలనీవాసులు పాల్గొన్నారు.

పారిశ్రామికవేత్తలు కాంగ్రెస్‌కు మద్దతివ్వాలి

కుషాయిగూడ: లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతివ్వమని పారిశ్రామికవేత్తలను ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీతారెడ్డికి మద్దతుగా చర్లపల్లి పారిశ్రామికవాడలోని సీఐఏ ఆడిటోరియంలో పారిశ్రామికవేత్తలతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాట్లాడారు. మల్కాజిగిరి లోక్‌సభలో కాంగ్రెస్ పార్టీకి అవకాశం కల్పిస్తే పారిశ్రామికవేత్తలకు తోడ్పాటు అందించడంతో పాటు పారిశ్రామిక ప్రగతికి తమ సంపూర్ణ సహకారం అందజేస్తామన్నారు. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్‌రెడ్డి, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, ఐలా చైర్మన్ రోషిరెడ్డి, సీఐఏ అధ్యక్షుడు గోవిందారెడ్డి, మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి ధన్‌పాల్‌రెడ్డి, నాయకులు రాఘవరెడ్డి, సీతారాంరెడ్డి, ప్రసాద్, సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రచారంలో మరింత వేగం పెంచండి

ప్రచారంలో మరింత వేగం పెంచాలని చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్‌రెడ్డికి మద్దతుగా కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ప్రచారంలో వేగం పెంచాలన్నారు. డివిజన్ ఇన్‌చార్జి సంజీవరెడ్డి, కో ఆర్డినేటర్ ప్రసాద్, పార్టీ డివిజన్ అధ్యక్షుడు సింగిరెడ్డి వెంకట్‌రెడ్డి, సీతారాంరెడ్డి, గడ్డం యాదగిరి, పోచయ్యగౌడ్, గోపాల్‌యాదవ్, ఆనంద్‌రాజ్‌గౌడ్, కేవీఎల్ఎన్ రావు తదితరులు పాల్గొన్నారు.

నేరేడ్‌మెట్‌లో కాంగ్రెస్ నేతల ప్రచారం

అల్వాల్: పట్నం సునీతమహేందర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ నాయకులు నేరేడ్‌మెట్‌లోని పలు కాలనీలో ప్రచారం చేశారు. నాయకులు చెన్నారెడ్డి, మురళీబాబు, రాజేష్, ప్రవీణ్, చంద్రమౌళి, చాకో, కోటేశ్వరి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో భారీ చేరికలు

మేడిపల్లి: పీర్జాదిగూడ నగర డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ ఆధ్వర్యంలో 17వ డివిజన్ పరిధిలోని అన్ని కాలనీల అధ్యక్ష కార్యదర్శులు, ప్రజలు కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో అధ్యక్ష, కార్యదర్శులు నాగేశ్వర్‌రెడ్డి, సందీప్‌రెడ్డి, రాజ్ కుమార్, సంగమేశ్వర్‌రెడ్డి, సంపత్, ప్రసాద్ నాయుడు, బిట్టు, ప్రేమ్ రాజ్, నరేష్, యాదగిరి, కృష్ణ, కై లాస్ రాధాకృష్ణ, జైరామ్, అరున్‌రెడ్డి, శ్రీనివాస్ లెనిన్ కుమార్, చారి తదితరులు పాల్గొన్నారు.


నేరేడ్‌మెట్‌లో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు


కుర్ర శివకుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరుతూ..


మాట్లాడుతున్న కార్పొరేటర్ బొంతు శ్రీదేవి